

అతనుచెప్పే పద్ధతిలో ఒ ప్రత్యే కత అతని మాటల్లో హావ వాల్లో - ఆజనాన్ని చూచి అతను పొ దే ఆవేదన - వాళ్ళ బ్రతుకులు బాగు చేయగలనన్న ఆత్మవిశ్వాసం - బాగుచే్యాలన్న దృఢనిశ్చయం కంచులా మ్రోగుతున్నాయి - నిప్పులా కణ ణలాడుతున్నాయి — ఇలా అన్నాడతను - 'పట్నంలో రోజుకి, మనిషికి లుగు రూపాయలకూలి. అక్కడ పొలంపని చే కునేవాళ్ళపిల్లలకి చదువుకొనేందుకు బ లున్నాయి - జబ్బులుచేస్తే ఆసుపత్రు న్నాయి -, యిప్పుడు రాయలంగారు పం స్తున్న పొలం - అంతా ఆయనది కాద . ఆయన మొదట్లోకొన్నది యిరవై రాలే. అంటే యిప్పుడు ఆయన సా చేస్తున్నదాంట్లో యిరవయ్యోవంతు. మి లిందంతా మీ అందరిదీను, మీరు ముందు పండించుకుని ష టే, మీదే అయ్యేది అపొలం. అంచే మీరంతా రేపటినుంచి మనిషికి నాలుగు పాయల చొప్పున కూలి యిమ్మని రాయల గారిని అడగండి'

'నాలుగుదుడు - రోజుకినాలుగు దుడ్డులే. ఓలబ్బో - యాడిత్తడేటి' అని జనంలో కలకలం

'మీ పిల్లలకి శాలలు, మీ కందరికి యితర సదుపాయాలు కావాలని ప్రభుత్వాన్ని కోరండి - కోరడంకాదు అడగండి. ఆజ్ఞాపించండి. మీరువ్యవసాయం చేసుకునేందుకు పొలంకావాలని ప్రభుత్వాన్ని అడగండి''యింకా ఏదోచెప్పబోయాడతను -

మళ్ళీ జనంలో కలకలం. 'ప్రభుత్వం అంటే ఏమిటి? యాడున్నదది? ఎట్టాగుంటదది? ఈ దొర వూసులన్నీ కనికట్టు నాగున్నాయ్'.

బస్తీబాబు మాట్లాడడం ఆపు చేశాడు.

"దొరా!" సింహంలా గర్జించింది సింగి.

"ఏమిటేగింజుకుంటున్నావు?" అన్నాడు రాయలందొర.

రాయలందొర చేతిలోని కొరడా— తరతరాలుగా వస్తోన్న కొరడా.... ఇప్పటి దాకా అప్పన్న కండల్ని నంచుకు తిన్న కొరడా-సింగిమీదికి దూకింది!

సింగి బుగ్గచిట్లింది. రక్తం కారింది. లావాలాంటి రక్తం. కంటి తడి లేని గని కొండదొర సింహాద్రి కళ్ళలో నింపిన రక్తం. ఎర్రని రక్తం.

కొరడామళ్ళీ లేచింది. సింగి కొరడాని యీసారి చేతికి మెలేసుకుంది. ఒక్కగుంజు గుంజింది. రాయలందొర ముందుకి తూలాడు.

సింగి కళ్ళలోంచి నిప్పులు కురుస్తున్నాయి. చెంపనుంచి రక్తం కారుతోంది. పెదవులు వణుకుతున్నాయి. "నెత్తుటిలో దోసందొరా అంచే దోసంకాదని నన్ను సందిట్లోకి తీసుకోనేదంటరానువ్వా? "ఆకలేత్తే కూడుతినవంటే?" అన్నేదట్రా నువ్వా? అప్పన్నకీ ఆకనేసింది. క్రముందున్నా కూడు తినబోయినాడు- అది దోసం ఎట్టాగౌద్దిరా కొండయ్యకూలెక్కువడిగితే అయిపునేకుండ సేసినావు. అసలు మవు యీనుకి దొరవురా? యీ యదవలంతా ఆడోరొల్లయితే, ఆల్లాడోళ్ళని సడ్లోపలికి నువ్ దొరగిరి నెలిగిత్తన్నావ్?... నీ తాతెంరా? సన్నాసుల్లారా! యిప్పుడో యిప్పన్నని," అని సింగి వళ్ళు తెలియని ఆవేశంతో గర్జించింది.

ఇంతలో "ఫైర్" అన్న అరుపు. బూట్ల చప్పుడు- ఈలలు- "ఢాం-ఢాం" అని తుపాకుల పేల్పులు- కేకలు- ఒకొక్కక్కళ్ళేనేల కూలిపోతున్నారు.

బత్తీబాబు జనంలోంచి ముందుకొస్తున్నాడు. "పొండి- పారిపొండి" అని అరుస్తున్నాడు.

ఇంతలో తుపాకీగుండు ఎక్కడి నుంచో వచ్చింది.

"అమ్మా!" అంటూ బత్తీబాబు నేలకొరిగాడు.

అతని కళ్ళు యింకా ఆశగా చూస్తున్నాయి.

సింగి కొరడాని గుంజుకొని బత్తీబాబు దగ్గరకొచ్చింది.

కొరడాని కిందపారేసింది. కొరడాను జనం తొక్కేస్తున్నారు.

రాయలందొర వట్టిచేతుల్తో నిలబడ్డాడు.

గుండెల్లో-రైళ్ళు పరుగిడుతున్నాయి.

జనం కాళ్ళకింద నలిగిపోతున్న కొరడాని బత్తీబాబు చూశాడు. సింగి జేవురించిన కళ్ళలోకి చూశాడు. తృప్తిగా కన్ను మూశాడు బత్తీబాబు.

పెద్దపటాలం చుట్టుముట్టింది.

కొండయ్య ఆచూకీ సంగతి గురించి కాదు.

అప్పన్నని ఎవరు కొట్టారో ఎందుకు కొట్టారో కనుక్కుందుకు కాదు.

సింగి ధైర్యాన్ని మెచ్చుకుందుకు కాదు.

సింగి మాంగల్యాన్ని నిలబెట్టడానికి కాదు.

రాయలందొరని శిక్షించడానికికాదు.

శాంతి భద్రతలు కాపాడటానికి....

రాయలందొరని రక్షించడానికి....

●●●

Phone : 3692

Grams : KAGHAZ

PLEASE CONTACT

NADELLA SURAIAH & CO.,

SAMARANGAM CHOWK, VIJAYAWADA-1

FOR

ANY VARIETY OF QUALITY PAPERS AND BOARDS

OF

THE SIRPUR PAPER MILLS LTD.,
Sirpur Kaghaznagar (A. P)

ORIENT PAPER MILLS LTD.,
BRAJRAJNAGAR (Orissa)

ORIENT PAPER MILLS LTD.,
Amlai (M. P)